ప్రజల మాట ప్రగతి బాట

# మానకొండూర్ నియోజకవర్గం



ఇల్లంతకుంట: వెంకట్రావుపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తిమ్మాపూర్: నుస్తులాపూర్‌లో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ తదితరులు



తిమ్మాపూర్ రూరల్: ఇందిరానగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- కారు గుర్తుకు ఓటేసి రసమయిని గెలిపించుకుందాం
- ఇంటింటా ప్రచారంలో గులాబీ శ్రేణులు



గన్నేరువరం: మాదాపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొండపల్కలలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాపూర్, నవంబర్ 16: బీఆర్ఎస్‌కు ఓటేస్తేనే ఇప్పటిలాగే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని పార్టీ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ అన్నారు. గురువారం మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ఇతర పార్టీల నాయకులు గ్రామాలను అభివృద్ధి చేయరని, వారు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తారని విమర్శించారు. అలాగే మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నుస్తులాపూర్‌లో ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరానగర్‌లో..

తిమ్మాపూర్ రూరల్, నవంబర్16: మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అలాగే కొనుగోలు కేంద్రం, పొలాల వద్దకు వెళ్లి రైతులను ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ప్రచారంలో మాజీ సర్పంచులు మెంగాని రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు దామ కుమార్, బోయిని తిరుపతి, గంగిపల్లి సంపత్, రంజిత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఓటేయండి

గన్నేరువరం, నవంబర్ 16: సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంప వెంకన్న కోరారు. గురువారం మండలంలోని మాదాపూర్‌లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో ఓటర్ల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని, కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్ రెడ్డి, చంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, సంపత్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### వెంకట్రావుపల్లిలో

ఇల్లంతకుంట, నవంబర్ 16 : మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మేన అల్లుడు విజయ భాస్కర్ రావు బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గ్రామంలో తిరుగుతూ, కారు గుర్తుకు ఓటు వేసి రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ద్వారానే గ్రామాల్లో మరింత అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతోనే సాధ్యం కాని పథకాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా డాక్టర్ రసమయి బాలకిషన్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, ఉప సర్పంచ్ బాలగౌడ్, బీఆర్ఎస్ నాయకులు జలంధర్ రావు, అమరేందర్ రెడ్డి, బిళ్లవేణి రమేశ్, పత్రి అంజయ్య, రవీందర్ రెడ్డి, రాములు, తిరుపతి, వెంకటి, లక్ష్మణ్, స్వామి, రాజు తోపాటు తదితరులు ఉన్నారు.

### మానకొండూర్‌లో..

మానకొండూర్ రూరల్, నవంబర్ 16: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సదాశివపల్లి, మండలంలోని శ్రీనివాస్‌నగర్, గంగిపల్లి, ముంజంపల్లి, వన్నారం, వెల్ది, అన్నారం, వేగురుపల్లి, కొండపల్కల తదితర గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా సాగింది. ఇందులో భాగంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలను వివరించారు. కరపత్రాలను అందజేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, మహిళా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

- కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు
- మానకొండూర్‌లో కేంద్ర బలగాల ఫ్లాగ్‌మార్చ్



మానకొండూర్: మండల కేంద్రంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

మానకొండూర్, నవంబర్ 16: శాంతియుత వాతావరణంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు సూచించారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలో కేంద్ర బలగాల ఫ్లాగ్‌మార్చ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించారు. అనంతరం పల్లెమీద చౌరస్తావద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ కరుణాకర్‌రావు మాట్లాడారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు కేంద్ర బలగాలు పోలీస్ అధికారులతో కలిసి పనిచేస్తాయన్నారు. ఎన్నికల నియామవళి, ఉల్లంఘనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ కమాండెంట్ సంజయ్, మానకొండూర్, తిమ్మాపూర్, కరీంనగర్ రూరల్ సీఐలు రాజ్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు శ్రీకాంత్, ప్రమోద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




పారువెల్లలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

గన్నేరువరం, నవంబర్ 16: మండలంలోని పారువెల్ల గ్రామానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తీగల మోహన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని, బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, పిట్టల రాములు, శేఖర్‌రెడ్డి, అనిల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా మోరె శ్రీనివాస్

శంకరపట్నం, నవంబర్ 16: బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా మోరె శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మెట్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ గురువారం అంబాల్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు శ్రీనివాస్ కృషి చేస్తారని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం నాగరాజు, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచ్ ముంజ వసంత, ఎంపీటీసీ గాండ్ల తిరుపతయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉమ్మెంతల సతీశ్‌రెడ్డి, మెట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



అంబాల్‌పూర్‌లో మోరె శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి

## కేంద్ర బలగాల కవాతు

వీర్నపల్లి, నవంబర్16: ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రంలో గురువారం కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఎస్ఐ నవత మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



వన్‌పల్లిలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు